మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :177 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 25-11-2024 పేజీలు :4 వెల : 2రూ


# గ్యారెంటీ వార్..




**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ గ్యారంటీ హామీలపై విపక్షాల విమర్శలు పీక్స్‌కి వెళ్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తరువాత గ్యారంటీల అమలే లక్ష్యంగా బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ దాడి తీవ్రం చేయడం ఆసక్తికరంగా మారింది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని మహా వికాస్ అఘాడీ కూటమి దారుణ ఓటమి మూటగట్టుకుంది. ఈ పరాజయం కారణంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విపక్షాలకు టార్గెట్‌గా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ హామీలను ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ ప్రస్తావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీల మోసాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను మహారాష్ట్ర ప్రజలు విశ్వసించలేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. దేశంలో కాంగ్రెస్‌కు మూడు రాష్ట్రాలే మిగిలాయని.. ఆ మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీ హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్.. మహారాష్ట్రలోనూ అదే చేయాలని అనుకున్నారని మాజీమంత్రి హరీష్‌రావు ఆరోపించారు. అయితే మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో తమ ఘనత వల్లే రికార్డ్ స్థాయిలో వరి పండిందని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు హరీష్‌రావు. ఇది నిజంగా కాంగ్రెస్ ఘనతే అయితే.. గతంలో ఇంతలా వరి ఎందుకు పండలేదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో గ్యారంటీ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వం.. కొన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించుకోగా.. మరికొన్ని రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. అయితే మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా బీజేపీ గ్యారంటీలను ఎక్కువగా టార్గెట్ చేసింది. ఇక తెలంగాణలో గ్యారంటీ హామీలను పూర్తిస్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నిత్యం హస్తం పార్టీని విమర్శిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల కాంగ్రెస్ పార్టీ మరింతగా గ్యారంటీలపై విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోందని.. విపక్షాల మాటల దాడి దీనికి సంకేతమనే చర్చ జరుగుతోంది

# నా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు.



**నమస్తే హైదరాబాద్ :** తన ఇంటి విషయంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. తన ఇల్లు విషయంపై వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు రంగనాథ్. 44 ఏళ్ల క్రితం వారి నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నట్లు వెల్లడించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణకాంత్ పార్కు దిగువన వున్న వేలాది ఇళ్ళ తర్వాత మా యిల్లు ఉంది. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏళ్ల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చారు. కృష్ణకాంత్ పార్క్ దాటిన తర్వాత వేలాది ఇళ్లు ఉన్నాయి. 44 ఏళ్ల క్రితం తమ తండ్రి ఇంటిని నిర్మించినట్లు రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే ఇరిగేషన్ నిబంధనల ప్రకారం బఫర్ జోన్ పరిధిలోకి రావన్న రంగనాథ్.. చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా వుంటే తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని రంగనాథ్ మండిపడ్డారు. మా నాన్న ఎ.పి.వి.సుబ్బయ్య 1980 సంవత్సరంలో ఈ ఇంటిని నిర్మించారని ఆయన తెలిపారు. 44 సంవత్సరాల క్రితం నిర్మించిన అదే ఇంట్లో తండ్రితో కలిసి ఉంటున్నామని తెలిపారు. సంస్కృతి/సంప్రదాయాలలో భాగంగా చెరువు కట్ట మీద, కట్టను ఆనుకొని కట్ట మైసమ్మ ఆలయాలు నిర్మిస్తారనే విషయం అందరికీ తెలిసిందే..!

# ఇంకెన్నిసార్లు సామీ..!



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 24: తెలంగాణ గ్రూప్ 2 పరీక్ష బాలారిష్టాలు దాటుకునేదెప్పుడో అర్థంకాకున్నది. ఇప్పటికే వరుసగా మూడు సార్లు వాయిదా పడిన గ్రూప్ 2 పరీక్ష.. మరోమారు వాయిదాపడే అవకాశం దండిగా ఉంది. అందుకు కారణం.. సరిగ్గా అదే రోజు మరో పరీక్ష కూడా ఉండటమే. అవును.. గ్రూప్ 2కు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీసు పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(%==దీ%) పరీక్షనూ నిర్వహిస్తోంది. ఒకే రోజు ఈ రెండు పరీక్షల నిర్వహణ ఉండటంతో ఏ పరీక్ష రాయాలో తెలియక అభ్యర్థులు గందరగోళ పడుతున్నారు.డిసెంబర్ 15, 16న గ్రూప్-2 పరీక్షలు ఉండగా.. ఆర్ఆర్‌బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న పరీక్ష డిసెంబర్ 16న జరగనుంది. గ్రూప్ 2కు హాజరయ్యే అభ్యర్థుల్లో కొందరు ఆర్ఆర్‌బీ జేఈ పోస్టులకు కూడా దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈ రెండు పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారు ఏదో ఒక పరీక్షను వదులుకోవాల్సి పరిస్థితి నెలకొంది. అభ్యర్థులు మాత్రం రెండు పరీక్షల్లో ఏదో ఒక పరీక్షను వాయిదా వేయాలని అటు రైల్వే శాఖకు, ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెడుతున్నారు. ఇదిలా ఉంటే టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ఇప్పటికే స్పష్టం చేసింది. మొత్తం 18 విభాగాల్లో 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు.

# కొత్త ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు..?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎవరనే చర్చ మొదలైంది. ప్రస్తుతం ఉన్న ప్రెసిడెంట్ తానే కొనసాగేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే.. కొత్తవాళ్లు తమ ప్రయత్నాలను కూడా స్పీడప్ చేశారు. నాకు ఏదో ఒక పదవి ఇచ్చాకే, కొత్త వాళ్ళను పెట్టాలంటూ పేచీ పెడుతోందట ప్రస్తుత ప్రెసిడెంట్.ప్రస్తుతం మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీతరావు పదవీకాలం ముగిసి ఐదు నెలలు అయింది. కొత్త ప్రెసిడెంట్ నియమకానికి పార్టీ కూడా కసరత్తు చేస్తుంది. కొత్త చీఫ్ నియమించటానికి పార్టీ చేసిన కసరత్తు స్పీడ్ అప్ అయింది. అయితే దీనికి బ్రేకులు వేసే పనిలో ప్రస్తుత అధ్యక్షురాలు సునీతరావు ఉన్నారట. దేశంలోనే ఎక్కువ సభ్యత్వం చేశా పార్టీ కోసం ఎన్నో ఉద్యమాలు చేశా.. 80 కి పైగా తనపై కేసులు ఉన్నాయంటూ జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వద్ద మొరపెట్టుకున్నారట సునీతరావు. కొత్త అధ్యక్షురాలు నియామకం చేపడితే మహిళా కాంగ్రెస్ కోసం తాను చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఒత్తిడి పెంచుతుందట. ఇటు పార్టీ అటు ప్రభుత్వంలో ఉన్న పెద్దల ముందు డిమాండ్ పెట్టారట. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహాల్ నియోజకవర్గం నుంచి సునీతారావు పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో అనుబంధ సంఘం అధ్యక్షులు ఎవరికి కూడా టికెట్లు ఇవ్వలేదు. కేవలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుకి టికెట్ ఇచ్చింది పార్టీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనుబంధ సంఘాల చైర్మన్ లందరికీ కార్పొరేషన్ చైర్మన్ పదవులను కట్టబెట్టింది. అయితే సునీత రావు పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో అనుబంధ సంఘాల చైర్మన్లను కార్పోరేషన్ పదవులు ఇచ్చిన నేపథ్యంలో తనకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చిన వారికి ఇప్పుడు వెంటనే కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం లేదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సునీతరావు కొంత నారాజులో ఉన్నారట.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 తుది ఫలితాల తేదీ వచ్చేసింది..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 24: తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్ 1 పోస్టులకు ఇటీవల మెయిన్స్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు 7 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. ప్రిలిమ్స్‌లో 31,383 మంది క్వాలిఫై అవగా.. వారిలో కేవలం 67.17శాతం మాత్రమే అంటే 21,181 మంది ఈ పరీక్షలు రాశారు. అయితే ఈ పరీక్షల ఫలితాలు ఫిబ్రవరిలోగా విడుదల చేయాలని టీజీపీఎస్సీ భావిస్తోంది. యూపీఎస్సీ తరహాలో ప్రకటన ఇచ్చిన ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తిచేసే విధానాన్ని గ్రూప్ 1లో అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 19లోగా తుది ఫలితాలు వెల్లడించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనాన్ని టీజీపీఎస్సీ మొదలుపెట్టింది. మూల్యాంకనం అనంతరం మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలుస్తరాఉ. ఈ ప్రక్రియకు మరో 3 నెలల సమయం అవసరమని కమిషన్ భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు టీజీపీఎస్సీ 2024 ఫిబ్రవరి 19న ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే.రాష్ట్ర వ్యాప్తంగా 4,03,645 మంది దరఖాస్తు చేసుకోగా.. వీరందరికీ జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించించింది. 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు 31,382 మందిని ఎంపిక చేసింది. వీరితోపాటు కోర్టు అనుమతి పొందిన వారితో కలిపి మొత్తం 31,403 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. అయితే వీరిలో 67.17 శాతం మంది మాత్రమే పరీక్ష రాశారు. మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం నవంబరు రెండో వారంలోనే ప్రారంభమైంది. ఒక్కో పేపరును 2 సార్లు మూల్యాంకనం చేస్తారు. రెండు దశల్లో చేసిన మ్యూల్యాంకనంలో పెద్దగా మార్పులు లేకుంటే తరువాత దశకు వెళ్తారు. బదులుగా తేడా ఎక్కువగా ఉంటే మూడో దశ

2లో

# రూ. 4 వేల పెన్షన్‌కు ముహూర్తం ఖరారు?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాల్లో ఆరు గ్యారంటీలు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉచిత బస్సు మొదలు రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపు వరకు ఇలా ప్రజలను ఆకట్టుకునే పథకాలతో కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లింది. మరీ ముఖ్యంగా ఆసర పింఛన్ల పెంపునకు సంబంధించి ప్రజలు బాగా అట్రాక్ట్ అయ్యారని చెప్పొచ్చు.ఇప్పటికే ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు, సిలిండర్‌పై సబ్సిడీ వంటి గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసింది. అయితే తాజాగా మరో రెండు పథకాలను అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసరా పింఛన్ పెంపుతో పాటు రైతు భరోసాపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోన్న నేపథ్యంలో ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది.తాజాగా నిర్వహించిన కులగణన సర్వేలో కూడా ఇదే విషయం స్పష్టమైనట్లు తెలుస్తోంది. ఎన్యూమరేటర్లను ప్రజలు పింఛన్ విషయమై ప్రస్తావిస్తున్నట్లు ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ అందింది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అంశం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారే అవకాశాలు ఉన్నట్లు భావిస్తోందని సమాచారం. ఇందులో భాగంగానే రూ. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4వేలకు, దివ్యాంగులకు రూ. 4 వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ. 6 వేలకే పెంచేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఎన్నికల్లోపే పింఛన్ పెంపుతో పాటు, రైతు భరోసా పథకాలను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వృద్ధాప్య పింఛన్‌తో పాటు బీడీ కార్మికులకు పింఛన్ పెంచడం, రైతు భరోసా అందించడంతో అటు మహిళలు, ఇటు రైతుల నుంచి తమకు పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని

2లో

# రూ. 4 వేల పెన్షన్‌కు ముహూర్తం ఖరారు?

కాంగ్రెస్ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. రైతు భరోసాకు సంబంధించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్ని ఎకరాల వరకు భరోసా ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం సభలో అభిప్రాయాన్ని సేకరించాలని భావిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం అన్ని జిల్లాల్లో పర్యటించి, రైతులు, రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన విషయం తెలిసిందే. ఈ వివరాలతో పాటు అసెంబ్లీలో రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ పథకానికి సంబంధించి విధివిధానాలను ప్రకటించాలని చూస్తోంది.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 తుది ఫలితాల తేదీ వచ్చేసింది..

మూల్యాంకనం కూడాచేసి మార్కులు కేటాయిస్తారు. మూల్యాంకనం తర్వాత మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో జాబితాను విడుదల చేస్తారు. గ్రూప్ 1లో బ్యాక్‌లాగ్ కాకుండా ఉండేందుకు రీలింక్విష్‌మెంట్ విధానంపై అధ్యయనం చేయాలని సర్కార్ యోచిస్తుంది. ఇప్పటికే గ్రూప్ 3 రాతపరీక్షలు పూర్తయ్యాయి. వచ్చేనెలలో గ్రూప్ 2 రాతపరీక్షలు ఉన్నాయి. బ్యాక్‌లాగ్ రాకుండా ఉండేందుకు ఫిబ్రవరిలో గ్రూప్ 1 ఫలితాల వెల్లడి తర్వాతే గ్రూప్ 2, 3 ఫలితాలు వెలువరించాలని కమిషన్ భావిస్తోంది.

# తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా చింతకుంట్ల వెంకన్న



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 24: తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో గొట్టిపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గా, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తుంగతుర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా తనపై నమ్మకంతో పార్టీ ఆదేశించిన ప్రతి బాధ్యతను స్వీకరించి నలుగురిలో మంచి పేరు సంపాదించుకొని నేడు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమిస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా వెంపటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య యాదవ్ తోపాటు వాసం వెంకన్న జటంగి లింగయ్య యాక సాయిలు ఎండి నసీమున్నీసా బేగం బానోతు శ్రీను భక్తుల నాగమల్లు భూక్య మధు పాక అమృతమల్లు వెంకన్న బండారు దయాకర్ మమత దేవి లను డైరెక్టర్లుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. చింతకుంట్ల వెంకన్న చదువుకున్న రోజుల నుంచి ఎన్నో సామాజిక కార్యక్రమాలను చదువు వెలుగు నిరంతర విద్యా కేంద్రం మెడికల్ క్యాంపులు నాలుగు సార్లు రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం బిఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రాం విగ్రహాల ప్రతిష్టాపన వంటి వాటిలో పాల్గొని ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించిన గౌరవ శాసనసభ్యులు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల సామెల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన చింతకుంట్ల వెంకన్న ను దాయం ఝాన్సీ రాజిరెడ్డి అభినందించారు.

# గాంధీ భవన్లో పొన్నం అశోక్ గౌడ్ నీ కలిసిన కాంగ్రెస్ నాయకులు




పీర్జాదిగూడ నవంబర్ 24 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, పీర్జాదిగూడ, గాంధీభవన్ లో అడ్వకేట్ వ్యాసరచన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పొన్నం అశోక్ గౌడ్ పిసిసి లీగల్ సెల్ చైర్మన్, పిసిసి వైస్ చైర్మన్ తిరుపతి వర్మ నీ మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి(బల్మెల రవి), టి యు ఎఫ్ నాయకులు ఎదవ అశోక్, బండ వినేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి టౌన్షిప్ ఫేజ్ 2 లో భూగర్భ డ్రైనేజీ నీ ప్రారంభించిన కొండల్ రెడ్డి



పోచారం నవంబర్ 24 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాద్రి టౌన్షిప్ ఫేజ్ 2 లో అంచనా వ్యయం దాదాపు 27మీటర్ల భూగర్భ డ్రైనేజీ అంచనా వ్యయం దాదాపు 70వేల తో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ ప్రారంభించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో కాలనీవాసులు ముందుకు రావడం హర్షణీయం అని, ప్రజలందరూ దాతలుగా మారి ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ రవీందర్ గౌడ్, కలని వాసులు రవీందర్ , శ్రీకాంత్ రెడ్డి, కటరం రాజశేఖర్, ఎం రవీందర్,నవీన్, మనోజ్ కుమార్, ఆనంద్ చారి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల హరిత మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రవి వారి భార్య హరిత అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు ఎడ్ల రవి ఇంటి దగ్గరికి వచ్చి హరిత మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రా%శీ%రెడ్డి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్. మండల ప్రధాన కార్యదర్శి చింత రవి. పిఏసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వమల్లేష్ . మాజీ సర్పంచ్ బానోతు రాజన్న. కొల్లూరు సోమయ్య . ఆలకుంట్ల యాదగిరి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించి కూలీలకు పని కల్పించాలి

**ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 150 రోజులు పని దినాలకు పెంచాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్.....**




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ పట్టణాల్లో ప్రభుత్వం వెంటనే తమ హామీ ప్రకారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి కూలీలందరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 150 రోజుల పని దినాలు పెంచి కూలీలకు పని కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను మరింత పెంచిందనీ, ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు జరుపు తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధం కావాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో 5 కోట్ల 80 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులు ఉంటే రెండు కోట్ల మంది రేషన్ కార్డులు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందుకు పూనుకున్నదని ఇది పచ్చి దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కోట్ల మంది వలసలు వెళు న్న ఈ తరుణంలో వాటిని ప్రభుత్వం పట్టించుకోకుండా రద్దు చేయడం దారుణమని అన్నారు.

ఒక దిక్కు ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బిజెపి అమలు జరవలేదని రాజ్యాంగ ఉల్లనకు పాల్పడుతుందని వారు విమర్శించారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలకు ప్రామాణికంగా ఉన్న రేషన్ కార్డును తీసివేయడం అంటే పేదరికాన్ని, దారిద్యాన్ని పెంచే విధానాలు కావా? అని వారు ప్రశ్నించారు. దీనివలన ఆకలి బాధలు, ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తామని చెప్పిన బిజెపి పేదలను నిర్మూలించే విధానాలను అమలు జరుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో 6 కోట్ల మంది ఉపాధి కార్డు లు రద్దు చేశారని, ఉపాధి హామీ చట్టం ప్రకారం పని అడిగిన వారందరికీ పని ఇవ్వాలని చట్టం చెపుతుంటే ఉపాధి నిధులు తగ్గించడం, ఆరు కోట్ల ఉపాధికార్డులు రద్దుచేసి నిధులు తగ్గించేటటువంటి ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటూరు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, కూకుట్ల చొక్కా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఏ అసోసియేట్స్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న TGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



నమస్తే హైదరాబాద్ : బుదేరా ఎక్స్ రోడ్ లో కోహిర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అలీ గారు నూతనంగా ప్రారంభిస్తున్న ఎం ఏ అసోసియేట్స్ ఇంజనీరింగ్ అండ్ బిల్డింగ్ ప్లానర్ ఆఫీస్ నూతనంగా ప్రారంభించిన సందర్భంగా మహమ్మద్ అలీ గారికి శుభాకాంక్షలు తెలిపిన సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి %ు+×ణజ% మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మొహమ్మద్ మోయిన్ తదితరులు ఉన్నారు

## హనుమాపురంలో టిడిపి సభ్యత్వ నమోదు...

ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి...



నమస్తే హైదరాబాద్ : భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కుందార కృష్ణాచారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, ప్రారంభించి, మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పూర్వ వైభవం వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరు నవీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత నరసింహా లు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో పాడి గేద మృతి



నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన చిన్నం బాలరాజు రైతు పాడి గేదె ట్రాన్స్ఫారం వద్ద కరెంటు షాక్ తగిలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రైతు తెలిపిన ప్రకారం సుమారు ఒక లక్ష రూపాయల నష్టం వాటిలినట్టు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# మహావికాస్ అఘాడి ఓటమికి అదే కారణమా?



మహారాష్ట్ర అసెంబ్లీ ఫలితాలపై ఎన్సీపీ అధినేత శరద్ చంద్ర పవార్ ఎట్టకేలకు మౌనం వీడారు. శరద్ పవార్ ఆదివారం కరద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఎన్నికల ఫలితాలపై స్పందించారు. లోక్‌సభ ఫలితాల తర్వాత మహావికాస్ అఘాడి కూటమి మరింత ఆత్మవిశ్వాసంతో ఉన్నామని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మరింత పని చేయవలసి ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఓటమిపై విశ్లేషించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కేవలం 10 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ముఖ్యంగా శరద్ పవార్ పార్టీ మహావికాస్ అఘాడిలో అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఎన్నికలకు ముందు చాలా మంది అంచనా వేశారు. అయితే ఎన్నికల ఫలితాల్లో ఆయన పార్టీ అతి చిన్న పార్టీగా మారింది. ఫలితాలు వెలువడిన తర్వాత శరద్ పవార్ మొత్తానికి ఏమీ మాట్లాడలేదు. ఎన్నికల ఫలితాలపై శరద్ పవార్ ఆదివారం మౌనం వీడారు. ఈ నిర్ణయం మేం ఊహించినది కాదని శరద్ పవార్ అన్నారు. అంతిమంగా ఇది ప్రజల నిర్ణయం, కాబట్టి అధికారిక సమాచారం వచ్చే వరకు, ప్రస్తుత ఏర్పాటుపై వ్యాఖ్యానించడం లేదన్నారు. ప్రజాకూటమి తుది నిర్ణయం తీసుకుందని పవార్ తెలిపారు. తాను ఎన్నో ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానని, ఇలాంటి నిర్ణయం ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పుడు వస్తే అప్పుడు నేర్చుకోవాల్సి వస్తుంది. ఇందుకు కారణాలను కనుగొనాల్సి ఉంది. అసలేమిటో అర్థం చేసుకుని మరోసారి బయటకొచ్చి కొత్త ఉత్సాహంతో జనం మధ్య నిలబడాలి. పార్టీ నేతలతో చర్చించి, ఏమి చేయాలో నిర్ణయిస్తామని పవార్ తెలిపారు. శరద్ పవార్ మాట్లాడుతూ మహిళ ఓటర్లు తమకు దూరమయ్యారన్నారు. ఇది ఒక ముఖ్యమైన కారణం. గత ప్రభుత్వం కొంత మొత్తాన్ని నేరుగా మహిళల జేబుల్లోకి ఇచ్చారు. దీనిపై ప్రచారం కూడా జరిగింది. రెండున్నర నెలలుగా డబ్బులు చెల్లిస్తున్నాం. మనం అధికారంలో లేకుంటే ఆగిపోతుందన్నారు. దీంతో మూతపడుతుందని మహిళలు ఆందోళన చెందారు. అందువల్ల, మహిళలు తమకు వ్యతిరేకంగా ఓటు వేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని శరద్ పవార్ అన్నారు.

# మహారాష్ట్రలో కాంగ్రెస్ ఘోర పరాజయానికి ఆ ఐదుగురు కారణమా..?



మహారాష్ట్ర ఎన్నికల చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. ఈవీఎంల డేటా వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. జైరాం ప్రకటనతో పాటు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఓటమికి కారణాలేవైనా కావొచ్చు కానీ.. ఆ ఓటమికి ప్రధానంగా ఐదుగురు నేతలే కారణమంటున్నారు పార్టీ వర్గాలు. లోక్‌సభలో అద్భుతమైన పనితీరు కనబరిచిన తర్వాత గెలుపు బాధ్యతను ఈ ఐదుగురు కాంగ్రెస్ నేతల భుజస్కందాలపై వేసుకున్నారు. అయితే దానిని విజయవంతం చేయడంలో ఈ నేతలు విఫలమయ్యారని చెబుతున్నారు.

**కేసీ వేణుగోపాల్**

మొదటిగా వినిపిస్తున్న పేరు కేసీ వేణుగోపాల్. కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. అధ్యక్షులు తర్వాత కాంగ్రెస్‌లో ఈ పదవి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. హర్యానాలో ఓటమి తర్వాత కేసీ వేణుగోపాల్ స్వయంగా మహారాష్ట్రకు డిప్యుటేషన్‌పై వచ్చారు. అతను ఇక్కడ పెద్ద నాయకుల సైన్యాన్ని రంగంలోకి దించారు. కానీ అవన్నీ ఇక్కడ ఫలించలేదు. కూటమి పార్టీలతో సమన్వయం చేయాల్సిన బాధ్యత కేసీ వేణుగోపాల్‌దే. అయినా సీట్ల పంపకం నుంచి ఓటింగ్ వరకు కాంగ్రెస్‌లో సమన్వయం కొరవడింది. సీట్ల పంపకాల సమయంలో నానా పటోలే, సంజయ్ రౌత్ మధ్య పోరు చర్చనీయాంశమైంది.

ఎన్నికల సందర్భంగా మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే షోలాపూర్ సౌత్ స్థానంలో శివసేన (యుబిటి) స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా బహిరంగంగా ప్రకటించుకున్నారు. ఈ డ్యామేజ్‌ను కేసీ వేణుగోపాల్ కంట్రోల్ చేయలేకపోయారు. అలాగే షిండేపై ఎలాంటి చర్య తీసుకోలేదన్న అపవాదు మూటకట్టుకున్నారు. సుశీల్ కుమార్ షిండే కుమార్తె ప్రణితి షిండే ప్రస్తుతం షోలాపూర్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.

**విఫలమైన రమేష్ చెన్నితాల వ్యూహం!**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేరళకు చెందిన శక్తివంతమైన నేత రమేష్ చెన్నితాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. వ్యూహం సిద్ధం చేయడం, సమన్వయం చేయడం, క్యాడర్‌ను బలోపేతం చేయడం ఇన్‌ఛార్జ్‌ల పని. ఈ మూడు పనులను చెన్నితలా సరిగ్గా చేయలేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. విదర్భ కాంగ్రెస్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. అక్కడ కూడా పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ముంబై, ఉత్తర మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ వెనుకబడింది. ముంబైలో చెన్నితాల స్థిరంగా ఉన్నారు. కానీ సరైన ఇన్‌పుట్‌లను సమన్వయం చేయడంలో, సేకరించడంలో విఫలమయ్యారు.

**సీఎం అభ్యర్థి నానా పటోలే**

మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కోసం ప్రధాన పోటీదారు. పటోల్ కూడా చాలాసార్లు ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పారు. సీట్ల పంపకం, టిక్కెట్ల ఎంపికలో పటోలే మంచి పని చేసినా ఫలితాలు ఇవ్వడంలో పటోలే విఫలమయ్యారని తేలింది. పటోలే స్వస్థలమైన భండార్-గోడియాలో, కాంగ్రెస్ ఆరు అసెంబ్లీ స్థానాల్లో ఒకదానిని మాత్రమే గెలుచుకోగలిగింది. పటోలే తన సొంత నియోజకవర్గంలో 208 ఓట్లతో గెలుపొందారు. ఇదొక్కటే కాదు, పటోల్ కంచుకోట అయిన నాగ్‌పూర్‌లో కూడా కాంగ్రెస్ ఇరుక్కుపోయింది. ఇక్కడ 6 స్థానాలకు గానూ కాంగ్రెస్ కేవలం 2 మాత్రమే గెలుచుకుంది. నానా పటోలే మొత్తం ఎన్నికలలో సుమారు 55 ర్యాలీలలో ప్రసంగించారు, అయితే కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.

**మధుసూదన్ మిస్త్రీ మౌనం**

మధుసూదన్ మిస్త్రీ మహారాష్ట్రలో టిక్కెట్ల పంపిణీ, స్క్రీనింగ్‌కు బాధ్యత వహించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ 102 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఆ పార్టీకి చెందిన 86 మంది అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. పర్సంటేజీలో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థులు 16 శాతం మాత్రమే గెలవగలరు. బాలాసాహెబ్ థోరట్, పృథ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ హేమా హేమీ నేతలు ఎన్నికల్లో ఓడిపోయారు. కొల్హాపూర్ నార్త్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల మధ్య నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధుసూదన్ మిస్త్రీ ఏ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేశారనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితి గురించి అతనికి తెలియదా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మధుసూదన్ మిస్త్రీ గతంలో పలు రాష్ట్రాల్లో స్క్రీనింగ్ కమిటీలకు అధిపతిగా ఉన్నారు. అయితే ఆ రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది.

**కనుగోలు వ్యూహం ఫలించలేదా..?**

సునీల్ కానుగోలు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త. బీజేపీ వ్యూహాన్ని అర్థం చేసుకుని కాంగ్రెస్‌కు వ్యూహం సిద్ధం చేయడమే కానుగోలు బాధ్యత. మహారాష్ట్రలో బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని కానుగోలు బృందం అర్థం చేసుకోలేకపోయింది. ఈసారి మధ్యప్రదేశ్ తరహాలో మహారాష్ట్రలోనూ బీజేపీ మైక్రో మేనేజ్‌మెంట్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఆ పార్టీ చేసిన ఈ వ్యూహం ఫలించి, ఇరుక్కుపోయిన సీట్లను కూడా బీజేపీ గెలుచుకుంది.


**కాంగ్రెస్ హైకమాండ్ పట్టించుకోలేదా?**

హర్యానాలో ఓటమి తర్వాత సమీక్ష గురించి మాట్లాడిన కాంగ్రెస్, మహారాష్ట్రలో నెల రోజుల్లోనే కుప్పకూలింది. ఓటమిపై కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తొలుత ప్రచారానికి దూరంగా ఉన్నారు. చివరికి, పెద్ద నాయకులు ఖచ్చితంగా తమ బలాన్ని ప్రయోగించారు. కానీ ప్రయోజనం లేదు. కాంగ్రెస్ పెద్ద నాయకులు మహారాష్ట్ర ఎన్నికల్లో దూకుడుగా ప్రచారం చేయడం గానీ, వ్యూహాలు పన్నేందుకు మహారాష్ట్రలో ఉండడం గానీ కనిపించలేదు. దీనికి విరుద్ధంగా, అమిత్ షా స్వయంగా మహారాష్ట్రలో బిజెపి వైపు నుండి రాజకీయ చదరంగం ఆడారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటమి తర్వాత కాంగ్రెస్ హైకమాండ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## సినిమా



# అమరన్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్!



శివకార్తికేయన్, సాయి పల్లవి జంటగా నటించిన అమరన్ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తోంది. మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న అమరన్ సినిమా విడుదలైంది ఈ సినిమా చూసిన ప్రేక్షకుల తో పాటు సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.అమరన్ సినిమాలో మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో శివ కార్తికేయన్ అద్భుతంగా నటించాడు. ఈ పాత్ర కోసం తన లుక్ ను పూర్తిగా మార్చుకున్నాడీ స్టార్ హీరో. ఇక వరదరాజన్ భార్య రెబెక్కా పాత్రలో సాయి పల్లవి అభినయం నెక్స్ట్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. రాజ్‌కుమార్ పెరియస్వామి తెరకెక్కించిన 'అమరన్' సినిమాను కమల్ హాసన్ నిర్మించడం విశేషం. రాహుల్ బోస్, భువన్ అరోరా, శ్యామ్ ప్రసాద్ వంటి ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. కాగా ఇప్పటికే అమరన్ సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. చెన్నైతో పాటు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల అమరన్ సినిమా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సినిమాపై అన్ని వర్గాల ప్రేక్షకులు సానుకూలంగా స్పందించడం చిత్ర బృందానికి ప్లస్ అయింది. శివకార్తికేయన్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రం అమరన్. ఈ సినిమాలో ఎమోషన్, యాక్షన్ హైలైట్‌గా నిలిచాయి. కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న సైనికుల చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుంది.ఇప్పటికీ థియేటర్లలో మంచి రెస్పాన్స్ అందుకున్న అమరన్ సినిమా మరికొన్ని రోజుల్లోనే ఓటీటీలోకి రానుందని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా %ఓటీటీ% హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. డిసెంబర్ 5 లేదా 10 నుంచి %ఓటీటీ%లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో థియేటర్లలో మంచి వసూళ్లు రాబడుతుండటంతో %ఓటీటీ% విడుదల మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని కూడా టాక్ నడుస్తోంది. థియేటర్ యాజమాన్యాల నుంచి కూడా ఓటీటీ విడుదల వాయిదా వేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ రానుంది.

# ఈ ఒక్క టీ తో ఆ సమస్యలన్నీ పరార్..



దాల్చిన చెక్కలో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. దాల్చిన చెక్క రుచిని ఇష్టపడని వారంటూ ఉండరు.. దాని సహాయంతో అనేక వంటకాల రుచి పెరుగుతుంది. ఈ గరం మసాలాలో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. అందుకే దాల్చిన చెక్కను తీసుకోవాలంటూ ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు.. ఒకవేళ ఆహారంలో తీసుకోకపోయినా.. వేడినేటిలో దాల్చిన చెక్కను మరిగించి లేదా.. దాల్చిన చెక్క పొడిని వేడి నీటిలో కలుపుకుని టీ లాగా తాగితే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మనం రోజూ ఒక గ్లాసు దాల్చినచెక్క నీరు తాగితే మన ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకోండి..దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: దాల్చినచెక్కలో సహజమైన జీర్ణక్రియ లక్షణాలు కనిపిస్తాయి.. ఇది జీర్ణవ్యవస్థను మెరుగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్క నీటిని రోజూ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు చాలా వరకు నయమవుతాయి.

జ్ఞాపకశక్తి బలపడుతుంది (మెమరీ బూస్ట్): మీరు రోజూ దాల్చిన చెక్క నీటిని తాగితే.. అది మీ మెదడు పనితీరు మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇది మీ ఏకాగ్రతను పెంచుతుంది.. ఇంకా మీ జ్ఞాపకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది: దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తాగే వారి సిరల్లో చెడు కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇంకా గుండెపోటు వంటి తీవ్రమైన వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది : యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ లక్షణాలు దాల్చిన చెక్కలో పుష్కలంగా ఉన్నాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది జలుబు, దగ్గు, ఫ్లూ, జ్వరం వంటి వైరల్ వ్యాధుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది.

చర్మానికి మేలు చేస్తుంది: దాల్చిన చెక్క నీరు చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. మంటను తగ్గించడం, ఆరోగ్యకరమైన ఛాయను ప్రోత్సహించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మొటిమలతోపాటు అనేక చర్మ సమస్యలను దూరం చేస్తుంది.

దాల్చిన చెక్క టీ కోసం ముందుగా నీటిని ఓ గిన్నెలో తీసుకోవాలి.. ఆ తర్వాత కొంచెం దాల్చిన చెక్క లేదా పొడి వేసి బాగా మరగించాలి.. అనంతరం వడపోసుకుని తాగాలి.. రుచికి తగినట్లు నిమ్మరసం లేదా తేనెను కలుపుకోవచ్చు..

# ఈ వాచ్‌ను చేతికి కాదు వేలికి పెట్టుకోవాలి.



గతంలో చేతి వాచీలకు ఎంతో డిమాండ్ ఉండేది. ఆ తర్వాత స్మార్ట్ వాచ్ లకు విపరీతమైన ఆదరణ లభించింది. వాటిలో సమయంతో పాటు వ్యాయామం, ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఫీచర్లు ఉంటున్నాయి. ఇప్పుడు వాచీలు మరింత స్టార్ట్ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. కేవలం అంగుళం వెడల్పుతో ఉండే రింగ్ వాచీలు వస్తున్నాయి. వీటికి చేతి వేలికి ధరించేలా తయారు చేశారు. జపాన్ కు చెందిన ప్రముఖ వాచీల తయారీ సంస్థ క్యాసియో తన 50వ వార్షికోత్సవం సందర్భంగా రింగ్ వాచీని ఆవిష్కరించింది. వీటికి చేతి మణికట్టుపై కాకుండా చేతి వేలికి ధరించాలి. సీఆర్ డబ్ల్యూ- 001-1జేఆర్ పేరుతో ఆవిష్కరించిన రింగ్ వాచీ ఎంతో ఆకట్టుకుంటుంది. చేతి వేలికి ఉంగరం మాదిరిగా కొత్త లుక్ ను అందిస్తోంది. దీని బరువు కేవలం 16 గ్రాములే. దీని ద్వారా రెండు జోన్లలో టైమ్ తెలుసుకోవచ్చు. అలాగే వివిధ తేదీలను ట్రాక్ చేసుకోవచ్చు. అలారంతో పాటు స్టాప్ వాచ్ ఫీచర్ కలిగింది. నాణ్యమైన స్టెయిన్ లెస్ స్టీల్ తో దీన్ని తయారు చేశారు .క్యాసియో కంపెనీ తన 50 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి కొత్త రింగ్ వాచీని తయారు చేసింది. డిజిటల్ వాచీల తయారీలో పేరు గాంచిన ఈ కంపెనీ మరో వినూత్న ఆవిష్కరణ చేసింది. ఉంగరానికి స్మార్ట్ వాచీని కలిపి కొత్త ప్రయోగం చేసింది. డిజైన్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అతి తక్కువ బరువుతో మన్నికైన వాచీని తయారు చేసి కొత్త ఫ్యాషన్ కు తెరతీసింది. స్టెయిన్ లెస్ స్టీల్ బాడీ, 15 గ్రాముల బరువు, వాటర్ ప్రూఫ్, రెట్రో ఎల్ఈడీ డిస్ ప్లే తదితర ఫీచర్లు ఉన్నాయి. రింగ్ వాచీలో మూడు ఫిజికల్ బటన్లు ఉంటాయి. వీటి ద్వారా టైమ్ ను సెట్ చేసుకోవచ్చు. చీకటిలో కూడా టైమ్ చూసుకునేందుకు వీలుగా లైట్ ఏర్పాటు చేశారు. అయితే దీనిలో అలారం మోగినప్పుడు సౌండ్ రాదు. కేవలం లైట్ మాత్రమే ఫ్లాష్ అవుతుంది. అలాగే స్లీప్ ట్రాకింగ్, హార్ట్ బీట్, బ్లడ్ ఆక్సిజన్ లెవల్ మానిటరింగ్, ఫిట్ నెస్ ట్రాకింగ్ తదితర ఫీచర్లు లేవు. క్యాసియో 50వ వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన ఈ వాచీ డిసెంబర్ నుంచి మార్కెట్ లో అందుబాటులో ఉంటుంది. జపాన్ లో దీని ధర 19,800 యెన్ గా నిర్ణయించారు. మన కరెన్సీలో దాదాపు రూ.10,810 వరకూ ఉంటుంది. వాచీలోని బ్యాటరీని రీ ప్లేస్ బుల్ చేసుకోవచ్చు. దాదాపు రెండేళ్ల పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తుంది.

# ఈసారైనా కప్ కొడుతుందా?



ఐపీఎల్ 2025 మెగా వేలానికి కోటి రూపాయల బేస్ ధరతో తన పేరును నమోదు చేసుకున్న టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ జితేష్ శర్మ ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో చేరాడు. 2022 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ జట్టులో చేరిన జితేష్. గత రెండు ఎడిషన్లలో జట్టు తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన జితేష్‌ను ఇప్పుడు %=జదీ% 11 కోట్లకు కొనుగోలు చేసింది. తన దూకుడు బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన జితేష్, అరంగేట్రం సీజన్ లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 164 స్ట్రైక్ రేట్‌తో 234 పరుగులు చేశాడు. %ఖూా% 2023లో పంజాబ్ కింగ్స్ తరఫున మొత్తం 14 మ్యాచ్‌లు ఆడాడు జితేష్. 155 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 309 పరుగులు చేశాడు. ఐపీఎల్ రెండు ఎడిషన్లలో మంచి ప్రదర్శన కనబరిచిన జితేష్ 2023లో టీమ్ ఇండియా తరఫున అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అరంగేట్రం చేసే అవకాశాన్ని పొందాడు. జితేష్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరఫున 9 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మెగా వేలంలో లక్నో, సిఎస్‌కె, ఢిల్లీ క్యాపిటల్స్, ఇతర ఫ్రాంచైజీలు జితేష్ శర్మను కొనుగోలు చేయడానికి బాగా పోటీ పడ్డాయి. అయితే ఎట్టకేలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ డ్యాషింగ్ ప్లేయర్ ను రూ. 11 కోట్లకు కొనుగోలు చేసింది.కాగా ఈ మెగా ఆక్షన్‌లో టీ20 స్పెషలిస్టులు అయిన జితేష్ శర్మతో పాటు లియామ్ లివింగ్‌స్టన్, ఫిల్ సాల్ట్, పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌ను కొనుగోలు చేసింది ఆర్సీబీ. ఇంగ్లాండ్‌కు చెందిన లియామ్ లివింగ్‌స్టన్- రూ.8.75 కోట్లు, ఫిల్ సాల్ట్- 11.50 కోట్లు, టీమిండియా ప్లేయర్ జితేష్ శర్మ- 11 కోట్లు, ఆస్ట్రేలియాకు చెందిన హేజిల్‌వుడ్- 12.50 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 25-11-24 (4).pmd 4 11/25/2024, 3:34 AM